Visit us @ http://epaper.suryaa.com



# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం, 25 జూన్ 2024

పేజీలు : 04

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం

బిక్కనూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో శివప్రసాద్ చెప్పారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో శివప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేవారని, వారికి ఇబ్బందులు కలగకుండా గతంలో లాగే మండల కేంద్రాలలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో రోజా, బిసి వెల్ఫేర్ అధికారిని సునీత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24

ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 38 ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి విన్నవించుకోవడం జరిగింది. ఆదివారం రోజు 38 ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించిన నాయకులు తో పాటు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్లో ఉన్న అంశాలను ఆయన తో ప్రస్తావించడం జరిగిందని ఉద్యోగ సంఘాల నాయకులు ఆయనకు విన్నవించారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, డైరెక్టర్ దేవసేన, జాతీయ ఉపాధ్యాయ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కొండ రామ్మోహన్, అదరపు సెక్రటరీ కాముని సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి పై

### ప్రజావాణిలో కలెక్టర్ ఎస్పీలకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు..

- కుల బహిష్కరణ ఫిర్యాదు విషయంలో బలవంతంగా బాధితుడి చేత ఫిర్యాదును వెనక్కి తీసుకునేలా ఎస్ఐ బలవంతపు ఒప్పంద పత్రం
- విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ
- ఈ ఘటనపై విచారణకు ఆదేశిస్తూ ఎస్పీ కార్యాలయ సిబ్బందికి ఆదేశం

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24

బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక కొందరు మున్నూరు కాపులు ఒక గ్రూపుగా ఏర్పడి మందిరాల పునర్ నిర్మాణం పేరుతో అక్రమంగా బలవంతపు చెందాలు చేస్తూ తోటి మున్నూరు కాపులను ఇబ్బందులకు గురి చేసే తరహాలో అవసరమైతే కుల బహిష్కరణ లకు గురి చేస్తున్న విషయమై గత వారం క్రితం బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డికి బాధితుడు నేరుగా ఫిర్యాదు చేసిన క్రమంలో సదరు ఎస్సై ఆ అక్రమార్కులకి వంత పాడే విధంగా వారి సమక్షంలోనే ఫిర్యాదుదారుడిని ఫిర్యాదును వాపసు తీసుకోవాలంటూ, లేని పక్షంలో స్టేషన్లో ఉంచుతామంటూ బెదిరింపులకు పాల్పడి బలవంతపు పత్రాన్ని రాసుకొని సంతకాలు చేసుకొనీ తాము చెప్పినట్లు వినాలనే ధరణి తో దురుసుగా ప్రవర్తించిన విషయమై కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కు లిఖితపూర్వకంగా ఎస్సై వ్యవహరించిన తీరు మరియు అక్రమ చెందాలకు పాల్పడుతూ ఆగడాలు సృష్టిస్తూ కుల బహిష్కరణలకు పాల్పడుతున్న వ్యక్తుల విషయమై ఫిర్యాదు చేసిన క్రమంలో ఈ విషయమై జిల్లా ఎస్పీ కార్యాలయానికి నేరుగా ఫిర్యాదును పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ద్వారా ఈ కేసు విషయమై విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఈ కుల బహిష్కరణ దురాగతానికి పాల్పడిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ విషయమై నేరుగా స్థానిక ఎస్పీని సైతం లిఖితపూర్వ ప్రతులను పంపించి ప్రత్యేక విచారణ జరిపించాలని ఎస్పీ కార్యాలయ సిబ్బందికి పిలిపించి ఆదేశాలు జారీ చేశారు. ఈ కుల బహిష్కరణ విషయంలో కొందరు అక్రమార్కులు గత సంవత్సరం నర నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ పెద్ద ఎత్తున నిధులను పోగుచేస్తూ తోటి మున్నూరు కాపు వ్యక్తులను వారికి సహకరించే వ్యక్తులని టార్గెట్ చేస్తూ కుల బహిష్కరణలకు పాల్పడుతూ పబ్బం గడుపు కుంటున్నారు. ఈ విషయంలో ఎంత మేర నిధులు జమ అయినవి ఇప్పటివరకు లెక్క తేలేకపోవడమే కాక ఖర్చులు సైతం ఎంత మేర చేశారో అన్న విషయాలు సైతం గోప్యంగా ఉన్నాయి అంతే కాకుండా గతంలో మూడు సంవత్సరాలుగా కొందరు భక్తులు ఆంజనేయ స్వామికి తమ మొక్కుల రూపంలో వదిలిన గోవులను కోడెలను సైతం అక్రమంగా వేలం వేసి పెద్ద ఎత్తున పోగైన నిధులను సైతం లెక్క తేల్చకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పక్కదారి పట్టించే చర్యలకు పూనుకున్నారు. ఇదిలా ఉంటే దేవాదాయ శాఖకు సంబంధించిన రామ్ మందిర్ కు సంబంధించిన నివాస స్థలాలను కబ్జా చేశారంటూ పలువురిని బ్లాక్ మెయిల్ చేసే తరహాలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను ఫిర్యాదు చేసినట్లు పేర్కొని గుట్టు చప్పుడు కాకుండా విషయాన్ని ఎటు తేల్చకుండానే లోలోపల వ్యవహారాలు సాగిస్తున్నట్లు తెలిసింది. కేవలం దేవాలయ ఆస్తులను మరియు దేవాలయాల పేరుతో పెద్ద ఎత్తున చెందాల దందాలు నడుపుతూ అక్రమ వసుల్క%ఖ% పాల్పడుతూ తాము ఆశించినంత చందాలు ఇవ్వని వారిపై భయభ్రాంతులకు గురయ్యే విధంగా అవసరమైతే కుల బహిష్కరణ లేదంటే ఏవైనా అక్రమ కేసులను బనాయించేందుకు సైతం వెనుకాడకుండా కొందరు మున్నూరు కాపు అక్రమార్కులు పావులు కాదపడం కోసం నేర్పు ఈ వ్యవహారంలో జిల్లా స్థాయి గాని రాష్ట్రస్థాయిగా గాని పోలీసు ఉన్నతాధికారులు అదేవిధంగా విజిలెన్స్ మరియు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ఇలా అక్రమ చెందాల దందాలు సాగిస్తూ పబ్బం గడుపుకుంటూ మండల కేంద్రంలో మున్నూరు కాపులను బెదిరింపులకు గురి చేసే తరహాలో అవసరమైతే కుల బహిష్కరణల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తులపై ఆయా శాఖల ఉన్నతాధికారులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున రంగంలోకి దిగి కేసులు నమోదు చేసి శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు మండల ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలింపు.

ఎడపల్లి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండలము లోని జాన్కంపేట్ గ్రామ శివారులో సోమవారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా వాహనదారులు అనుమతి పత్రాలు లేకుండా ఇసుక మొరం తరలిస్తే, చట్టపరమైన చర్యలు తప్పవని అయన అన్నారు. దీంతోపాటు రెవెన్యూ అనుమతి పత్రాలు పొంది ఇసుక మొరం తరలించాలని సూచించారు. దీనికి ప్రజలు సహకరించాలని అయన కోరారు.



సూర్య

మంగళవారం, 25 జూన్ 2024

## కబ్జా కు గురైన నాగన్న కుంట కట్టా,రాజులకుంట కట్ట తుంలను పరిశీలించిన కామారెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశం.





ఎల్లారెడ్డి జూన్ 24, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండల కేంద్రం లో నాగన్న కుంట కట్ట, రాజుల కుంట కబ్జాకు గురి అయినట్లు రైతులు ఫిర్యాదులు చెయ్యగా ఇటీవల కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టి పోలీసు బందోబస్తు లో నాగన్న కుంట మీద నిర్మించిన కంచెను తొలగించిన విషయం విదితమే. నాగన్నకుంట కట్ట మరియు రాజుల కుంట ప్రాంతాన్ని సోమవారం మధ్యాహ్నం కామారెడ్డి నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశం పరిశీలించారు. నాగన్న కుంట కట్ట ఎంత మేరకు కబ్జాకు గురి ఇనదో అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లేశం కట్ట ను వాటికి ఏర్పాటు చేసిన తూము లని పరిశీలించారు. అనంతరం తొలగించిన కంచె ప్రాంతాన్ని పరిశీలించారు. గేటుని ఎందుకు తొలగించలేదని అని ఎల్లారెడ్డి డివిజన్ నీటిపారుదల శాఖ డి ఈ వెంకటేశ్వర్లను అడిగారు. ఆయకట్టుకు వెళ్లేందుకు రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డిఈ వెంకటేశ్వర్లకు పలు సూచనలు చేశారు. ఈ రెండు కుంటల కబ్జా విషయంపై త్వరలోనే రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖతో జాయింట్ సర్వే నిర్వహిస్తున్నట్లు డి ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. వారి వెంట నీటిపారుదల శాఖ సిబ్బంది ఉన్నారు.



## నిరుద్యోగ సమస్యలపై నిరంతర పోరాటం.

### ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం : బీజేవైఎం జిల్లా నాయకులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి,
జూన్ 24, సూర్య మేజర్ న్యూస్

గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో 1:100 క్వాలిఫై చెయ్యాలి అని బీజేవైఎం జిల్లా నాయకులు కోరారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు కేటగిరైజేషన్ ప్రకారం వీటిని కూడా భర్తీ చేయాలని ప్రభుత్వన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్ -2, గ్రూప్-3 ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని నంది వేణు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ రెండు కేటగిరీల్లో ఇప్పటికే నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ మరిన్ని ఖాళీలున్నట్లు ప్రభుత్వం గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విదంగా 25 వేల టీచర్ పోస్టులతో మెగా డి ఎస్సి ని వెంటనే నిర్వహించాలి. అలాగే జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు. ఉద్యోగ నియామక సంస్థలు నిర్వహించే పరీక్షలను పూర్తిగా పార దర్శకంగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా నిబంధనలు అమలు చేయాలని కోరారు. నిరుద్యోగుల వెంట బీజేవైఎం వెన్నంటే ఉంటుందని తెలియచేసారు. శనివారం టీజీపీఎస్సీ ఛైర్మన్ కార్యాలయంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసినందుకుగాను కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు జిల్లా సెక్రెటరీ ఇసాయిపేట నరేష్, లింగం, మనోజ్, భరత్, యువ మోర్చా జి నరేష్,సాయి, రాజగోపాల్, నవీన్, కళ్యాణ్, ప్రవీణ్ రావు, తుమ్మల రాకేష్ బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## నేడు రైతు నేస్తం కార్యక్రమం విజయవంతం చేయండి.

ఎడపల్లి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్

మంగళవారం ఉదయం 9 గంటలకు ఎడపల్లి రైతు వేదిక నందు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమము ప్రారంభమవుతుందిని మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొంటారు. రైతు భరోసా పై రైతుల సూచనలు, సలహాలను తీసుకుంటారు. కావున మండలంలో గల రైతు సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై, రైతు భరోసా కు సలహాలు, సూచనలు మరియు అభిప్రాయాలను తెలువ గలరని అయన ఒక ప్రకటనలో కోరారు



## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

లింగంపేట్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట్ మండలంలోని మాలో తాండకు చెందిన కాట్రోత్ పత్తి ఇత్నం ఎద్దు సోమవారం విద్యుత్ ఘాతంతో మృతి చెందినట్లు తాండవాసులు తెలిపారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి ప్రతిరోజు లాగే గోజలను మేతకు తీసుకపోగా మాలపాటి శివారులోని పెద్ద వాగు ప్రక్కన ఈదురు గాలులు వచ్చి ట్రాన్స్ఫారం నుండి బోర్లకు వెళ్లే వైర్లు తెగి పోయి ఈ ప్రమాదం సంబవించిందన్నారు. సంఘ టన స్థలానికి లైన్ ఇన్స్పెక్టర్ కిష్టయ్య వెళ్లి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. పశు వైద్యాధికారి రవికుమార్ వెళ్లి ఎద్దుకు పంచానమ నిర్వహించారని పేర్కొన్నారు. సుమారు ఇత్నం ఎద్దు విలువ ఒక్క లక్ష ఇరవై వేల రూపాయలు ఉంటుందని తాండవాసు చెప్పారు.ప్రభుత్వం నుంచి కాట్రోత్ పత్తికి ఆర్థిక సాయం అందించాలని అధికారులను తాండవాసులు కోరారు.



## రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం రోజున రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి, ఆయనకు కామారెడ్డిలో జరుగుతున్న వలు సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా కామారెడ్డిలో రెవెన్యూ పరంగా చోటు చేసుకుంటున్న పరిణామాలను సైతం ఆయనకు విన్నవిం చారు .ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ దీనిపై సమగ్ర విచారణ నిర్వ హించి జిల్లా కలెక్టర్ ద్వారా నివేదికలు తెప్పించుకుంటానని ఆయన అన్నారు .



## ఇంటర్మీడియట్ లో ఎస్ ఆర్ కె విద్యార్థుల ప్రభంజనం.

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24:

కామారెడ్డి జిల్లా ఎస్ఆర్కే జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. సోమవారం రోజున తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో వి ఇందు వర్షా ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 కి గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకుగా నిలవడం జరిగింది. కే.వి పూజ బైపిసి లో 440 కి గాను 436 మార్కులను సాధించి రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించడం జరిగిందని అన్నారు.ఈ విద్యార్థులను కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం ఈ సందర్భంగా అభినందించారు. సలాం మాట్లాడుతూ., ఇంతే కాకుండా ముమ్ముందు మంచి మార్కులు సాధించి, పెట్టుకున్న గోల్స్ ను రీచ్ అవ్వాలని, మీ కలలను సహకారం చేసుకోవాలని, అధ్యాపకుల సలహాలు సూచనలను పాటించి తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉన్నత ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. అలాగే ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ యం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ., కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన అన్నారు. అంతేకాకుండా జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడినప్పుడే మీ చదువుకు సార్థకత ఏర్పడుతుందని, కళాశాల పేరు నిలబడుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, పిజి ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, డి నాకాడమిక్ నవీన్ కుమార్, అధ్యాపకులు కళా, కృష్ణ, అజార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం, 25 జూన్, 2024

## మండల కేంద్రంలో

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబురాలు

**బిక్కనూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ సహచరులు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ., సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలిసారిగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని, బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆగస్టు 15వ తేదీ ఎమ్మెల్యే పదవికి రాజీనామాకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ భూమయ్య, మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, లింబాద్రి, మోహన్ రెడ్డి, బాగా రెడ్డి, కర్నాల శ్రీనివాస్, నీల ఆంజనేయులు, మద్దూరి రవి, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు బాంధవుడు సిఎం రేవంత్ రెడ్డి!

### సిఎం, డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**లింగంపేట్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎ ం భట్టి విక్రమార్కా,ఎమ్మెల్యే మదన్ మోహన్ ల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడని అన్నారు. రైతులు అభివృద్ధి చెందేవిధంగా ప్రభుత్వం రుణమాఫీ చేయడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ అంజయ్య, యూత్ ఉపాధ్యక్షులు సతీష్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కొత్త పోచయ్య, బానుచందర్ గౌడ్, గాలేం నాని, అంజయ్య, సాయిలు,అనుమల సురేందర్, బాలరాజు గౌడ్, కొల రాజులు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కొనుగోలు విషయంలో సూచనలు తీసుకోవాలి

**రామారెడ్డి, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్**

కొనుగోలు విషయంలో సూచనలు తీసుకోవాలని సి ఆర్ ఓ భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఒక ప్రకటనలో ఇసాయిపేట నరేష్ తెలిపారు .ఏవైన వస్తువుల సేవలపై గరిష్ట పరిమాణం, ఏ గ్రేడ్ కు చెందినవా! వాటిలో కలిపినా పదార్థాలు, రంగులు, రాసాయ నాలు, ఎలా ఉపయోగించారో తెలిపే ప్రక టనను ఖచ్చితంగా గమనించాలని అన్నారు. మందులు ఆహార పదార్థాల చట్టం ప్రకారం అన్ని ఆహార పదార్థాల ప్యాకెజిలపై విధిగా నికర మొత్తం లేబెల్స్ పై చూపాలన్నారు. దేనిలో మొత్తం మోతాదులో ఎక్కువగా ఉన్నాయో చూసి కొనుగోలు చేయాలని అన్నారు. కాస్మోటిక్ ఉత్పత్తులపై తప్పకుండ వస్తువుల ధర, తయారీ తేదీ , గడువు తేదీ, తయారీ దారు చిరునామా, వస్తువు బరువు ముద్రించి ఉండాలని అన్నారు. ఉత్పత్తులపై ముద్రించిన ఎంఆర్పీ పై స్టికర్ అంటించి దాని ధరను మర్చి ఇటీవల అమ్మడం జరుగుతుందన్నా రు. ఆటో మీటర్లను ట్యాంపరింగ్ చేసి ఎక్కువగా తిరిగేలా చేస్తుంటారు. టైం టెస్ట్, బెంచ్ టెస్ట్ ద్వారా కనిపెట్టవచ్చునని అన్నారు.

### పరిహారాన్ని ఎలా పొందవచ్చు....

ఎలాంటి కొనుగోళ్ళు చేసిన వినియోగదారుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు . వారంటీ, గ్యారంటీ ద్వారా లబ్ది పొందాలనుకునే వారు ఇతర బిల్లులు, ఇన్వైస్ వంటివి జాత చేయాల్సి ఉ ంటుందని చెప్పారు .వస్తు సేవల్లో లోపాలు ఉంటే వినియోగదారుడు డ్యామేజి ని బట్టి నష్టపరిహారాన్ని పొందే హక్కు ఉంటుందని చెప్పారు



## టిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన పోచారం.

- ప్రజలు నిన్ను క్షమించరు.
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24**

కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల కామారెడ్డి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్, బాజిరెడ్డి గోవర్ధన్, హనుమంత్ షిండేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కామారెడ్డి పట్టణంలోని గంప గోవర్ధన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.., కాంగ్రెస్ పార్టీలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరడం పట్ల తీవ్ర బాధాకరం. ఒక సీనియర్ నాయకుడిగా మిమ్మల్ని గుర్తించి గౌరవించి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 2014లో వ్యవసాయ శాఖ ఇచ్చి గౌరవం ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా 2018 ఎన్నికల్లో శాసనసభ అధిపతిగా అత్యున్నత పదవి ఇచ్చి గౌరవించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏం తక్కువ చేశారని పార్టీని విడాల్సి వచ్చిందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. బాన్సువాడ నియోజకవర్గానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నిధులను ఇచ్చి అభివృద్ధి చేయించడం జరిగిందని, అలాంటి కేసీఆర్ కి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరడం



ఎంతవరకు సమంజసమని అన్నారు. కేసీఆర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఏం తక్కువ చేశారని ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ గుర్తు చేశారు. ఇది మీకు న్యాయమా మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు నిన్ను, నీ కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించారని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన, ఇబ్బందులు ఎదురైన మేమందరం మీకు అండగా ఉన్నామని, టిఆర్ఎస్ పార్టీని కాపాడుకుంటామని వారు కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు షిండే పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కేంద్రంలో పోలీసుల విస్తృత తనిఖీలు.

### పలు వాహనాలు సీజ్

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24

జిల్లా కేంద్రంలో స్థానిక నిజాంసాగర్ చౌరస్తాలో పోలీసులు విస్తృత తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి నాగేశ్వర్ మరియు పోలీస్ బృందం అనుమానాస్పదంగా తిరుగుతున్నటువంటి వాహనాలతో పాటు త్రిబుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, హెల్మెట్స్ లేకుండా తిరుగుతున్న వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. ఏ ఒక్క ఆధారం లేకున్నా పోలీసులు వారి వాహనాలను సీజ్ చేశారు. డిఎస్పీ నాగేశ్వర్ మాట్లాడుతూ., సోమవారం నుండి ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని, ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు సరైన పత్రాలు లేని వాహనాలను నంబర్ ప్లేట్ లేని వాహనాలను అడ్డుకొని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. కనుక ప్రజలు జాగ్రత్తగా తమ వాహనాలను సంబంధించిన పత్రాలతో పాటు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలను నడిపించాలని రాష్ డ్రైవింగ్ చేసిన వారిని అదుపులోకి తీసుకుంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతిరోజు ఈ తనిఖీలు కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్, కొత్త బస్టాండ్, నిజాంబాద్ చౌరస్తా, రామారెడ్డి చౌరస్తా, పాత బస్టాండ్ తదితర ప్రాంతాలలో తనిఖీలు ముమ్మరం చేస్తామని ఆయన అన్నారు. అనుమానాస్పదంగా కనిపిస్తే వాహనాలను ఆపి తనిఖీలు చేస్తామని ఆయన తెలిపారు. గుర్తు తెలియని వారికి తమ వాహనాలను ఇవ్వరాదని ఆయన వాహనదారులకు విన్నవించారు. ఈ తనిఖీలలో కామారెడ్డి జిల్లా డిఎస్పి నాగేశ్వరరావు, సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది, హొమ్ గార్డు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



కామారెడ్డి బ్యూరో
సూర్య మేజర్ న్యూస్, జూన్ 24

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదులను మండల అధికారులు, డివిజన్ డివిజన్ స్థాయి అధికారులు దృశ్య మధ్యమం ద్వారా తక్షణ పరిష్కారాన్ని మార్గం సుగమం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్కు నేరుగా వినతులు అందిస్తే, తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో కలెక్టరేట్ కిటకిటలాడింది. మొదటిసారిగా ఫిర్యాదును ఆన్లైన్లో నమోదు చేసుకుని నంబర్ ఇచ్చిన ఫిర్యాదుదారులు తమ వినతులను కలెక్టర్కు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ 105 విన్నతులను స్వీకరించారు. ప్రధానంగా విద్య, వైద్య, బిసి గిరిజన సంక్షేమం, విద్యుత్తు, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బంధు, మున్సిపాలిటీ, ధరణి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని కలెక్టర్ వర్గాలు తెలిపాయి. ఇట్టి ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేస్తూ పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతులను దృశ్య మాధ్యమం ద్వారా ఫిర్యాదుదారుని సమస్యను వివరిస్తూ పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకసారి సమస్య పరిష్కార నిమిత్తం వచ్చిన ఫిర్యాదుదారుడు తిరిగి మరలా రాకూడదని విధంగా పరిష్కారం చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ప్రజావాణిలో ఇప్పటివరకు 4300 పెండింగ్లో ఉన్నాయని అందులో కొన్ని పరిష్కరించిన ఆన్లైన్లో అప్డేట్ చేయకపోవడం వల్ల పెండింగ్ గా కనిపిస్తున్నాయని తెలిపారు. అందరి అధికారులకు లాగిన్ పాస్వర్డు అందించామని, ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించవదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ఫిర్యాదుదారునికి తెలపాలన్నారు. ఫిర్యాదులపై నేటి నుండి ప్రత్యేక దృష్టి పెట్టి మండల స్థాయి తహసిల్దారు రోజు 25 నుండి 30 ఆర్డీవోలు రోజు 100 చొప్పున ఫిర్యాదులను పరిష్కరించాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి కుళాయిల సర్వే సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు ఉదయం ఆర్డీవోలు, తహసీల్దారులతో ప్రజావాణి అర్థవంతంగా నిర్వహించుటపై కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, డి ఆర్ డి ఓ చందర్, డి పి వో శ్రీనివాసరావు, సిపిఓ రాజారామ్, ఎస్సీ కార్పొరేషన్ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూరు, శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి

# చిత్రపటానికి పాలాభిషేకం

### మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విట్టల్ రెడ్డి డిమాండ్

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24
ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రైతుల రుణమాఫీ ఏకకాలంలో వచ్చే ఆగస్టు 15 లోపు ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించడంతో బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రైతులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విట్టల్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తాను ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మాజీ మంత్రి హరీష్ రావు తన మాటకు కట్టుబడి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్ మరియు కాంగ్రెస్ శ్రేణులు తుకారాం బసవరాజు బాలకృష్ణ లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో హామీలు ఇచ్చారు. ఉన్న రైలు రద్దు చేశారు.

## బోధన్ విద్యార్థి జేఏసీ

### మహబూబ్ నగర్ లైన్ బ్లాక్ ఐతే నిజామాబాద్ - కాచిగూడ రైలు బోధన్ నుండి ప్రారంభించండి.

బోధన్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్

రద్దు చేసిన 07275 బోధన్ - మహబూబ్ నగర్ ప్యాసింజర్ రైలు, మరియు 07893 బోధన్ - కరీంనగర్ నగర్ రైళ్ళ రద్దు చేసి నెలలు గడుస్తుందని, తక్షణమే రైళ్లను ప్రారంభించాలని రాయలసీమ ఎక్స్ప్రెస్ రైలు కు టికెట్లు ఇవ్వాలని బోధన్ స్టేషన్ మాస్టర్ కి బోధన్ విద్యార్థి జేఏసీ వినతి పత్రం అందచేయడం జరిగింది. నిజామాబాద్ నుండి నడిచే నిజామాబాద్ -కాచిగూడ రైలును బోధన్ నుండి నడిపించాలని కోరడం జరిగింది. ఇప్పటికే బోధన్ ప్రాంతం లోని రైల్వే స్టేషన్ లు రద్దు చేస్తూ వస్తుంది రైల్వే శాఖ. ఇప్పుడు ఉన్న రైళ్లని రద్దు చేస్తున్నారని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి రైల్వే సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని విద్యార్థి జేఏసీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివ కుమార్, జునైద్ అహ్మద్ ఖలీల్, మోసిన్, రామచందర్, మనోహర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 24

కామారెడ్డి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాలలో ఏర్పాటు చేసిన ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ చర్యలు చేపట్టాలని, లేనియెడల పేద విద్యార్థులపై భారం మోపుతున్నారని ఆయన ఆరోపించారు. భారీ ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్నట్లు, పుస్తకాలు విక్రయిస్తున్నారని అయినా జిల్లా విద్యాధికారులు పట్టించుకోవడంలేదని, విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారు అని జిల్లా కన్వీనర్ రోహిత్ అన్నారు. వెంటనే జిల్లా విద్యాఅధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బస్వాపూర్ లో ముఖద్వార నిర్మాణానికి శంకుస్థాపన

బిక్కనూర్, జూన్ 24, సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ గతంలో మంత్రిగా పనిచేసినప్పుడు నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి స్థలాన్ని కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి కాలనీలో ముఖద్వార నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు గతంలో మంత్రి హోదాలో షబ్బీర్ అలీ నాలుగు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేసి నిరుపేదలకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, ప్రైవేటు ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకన్న గారి బాగారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధి రాములు, మాజీ సర్పంచ్ స్వామి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

